నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | మంగళవారం 4-5-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 227 | పేజీలు: 4 | వెల: రూ.1/-

వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లలో కారు జోరు

హైదరాబాద్ , మే 3: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లలో కారు జోరు కొనసాగుతోంది. ఇప్పటికే జడ్చర్ల, కొత్తూరు, నకిరేకల్, అచ్చంపేట, సిద్దిపేట మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగురవేసిన టీఆర్ఎస్ పార్టీ.. ఈ రెండు కార్పొరేషన్లలోనూ అదే దూకుడు ప్రదర్శిస్తోంది. ఖమ్మం కార్పొరేషన్లో ఇప్పటి వరకు 44 డివిజన్ల ఫలితాలు వెలువడగా, ఇందులో టీఆర్ఎస్ పార్టీ 35 డివిజన్లలో గెలుపొందింది. ఖమ్మం కార్పొరేషన్లో మొత్తం డివిజన్ల సంఖ్య 60. గ్రేటర్ వరంగల్ పరిధిలో మొత్తం 66 స్థానాలకు గానూ 28 స్థానాల ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో టీఆర్ఎస్ 20 స్థానాల్లో గెలుపొందింది. మరికాసేపట్లో పూర్తి స్థాయి ఫలితాలు వెలువడనున్నాయి.

కోవిడ్-19 కి వ్యతిరేకం గా పోరాడడానికి వైద్య సిబ్బంది అందుబాటును పెంచడం కోసం కీలకమైన నిర్ణయాల ను తీసుకొనేందుకు అధికారాల ను ఇచ్చిన ప్రధాన మంత్రి

హైదరాబాద్ , మే 3:దేశం లో ప్రస్తుతం మళ్లీ తలెత్తిన కోవిడ్-19 మహమ్మారి ని దృష్టి లో పెట్టుకొని చాలిన్న మానవ వనరుల అవసరం పెరుగుతూ ఉన్న స్థితి ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సోమవారం నాడు సమీక్షించారు. కోవిడ్ కు సంబంధించిన విధి నిర్వహణ లో వైద్యచికిత్స సిబ్బంది లభ్యత ను చెప్పుకోదగిన స్థాయి లో పెంచే అనేక ముఖ్య నిర్ణయాల ను ఈ సందర్భం లో తీసుకోవడం జరిగింది.

ఎన్ఇఇటి-పిజి ని కనీసం 4 నెలల పాటు వాయిదా వేయడం కోసం ఒక నిర్ణయాన్ని తీసుకోవడమైంది. మరి ఈ పరీక్ష ను 2021వ సంవత్సరం ఆగస్టు 31వ తేదీ కంటే ముందు నిర్వహించబోవడం లేదు. ఈ పరీక్ష ను ప్రకటించిన తరువాత దానిని నిర్వహించే కన్నా ముందు విద్యార్థుల కు కనీసం ఒక నెల వ్యవధి ని కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇది అర్హత కలిగిన వైద్యులు పెద్ద సంఖ్య లో కోవిడ్ విధుల నిర్వహణ కు అందుబాటు లోకి రావడానికి వెసులుబాటు ను కల్పించగలదు.

మెడికల్ ఇంటర్న్ స్ ను ఇంటర్న్‌షిప్ రోటేషన్ లో భాగం గా వారి ఫేకల్టీ పర్యవేక్షణ లో కోవిడ్ నిర్వహణ సంబంధిత విధుల లో నియోగించడానికి అనుమతించాలని కూడా నిర్ణయించడం జరిగింది. ఫేకల్టీ ద్వారా తగినంత నేపథ్య దృష్టి ప్రసారం, పర్యవేక్షణ ల అనంతరం ఎమ్ బిబిఎస్ చివరి సంవత్సరం విద్యార్థుల ను కోవిడ్ స్వల్పం గా సోకినటువంటి కేసు ల విషయం లో పర్యవేక్షణ కు, టెలి-కన్ సల్టేషన్ వంటి సేవల ను అందజేయడానికి వినియోగించుకోవచ్చును. ఇది ప్రస్తుతం కోవిడ్ సంబంధిత కర్తవ్య నిర్వహణ లో తలమునకలు గా ఉన్న వైద్యుల పైన పని భారాన్ని తగ్గించడమే కాకుండా రోగుల కు ఇవ్వవలసిన చికిత్స తాలూకు క్రమాన్ని నిర్ణయించే దిశ లో జరుగుతున్న ప్రయత్నాల ను అభివృద్ధిపర్చనూగలదు.

పిజి విద్యార్థుల తాలూకు తాజా బ్యాచ్ లు చేరేటంత వరకు పిజి ఫైనల్ ఇయర్ విద్యార్థుల (స్థూల మరియు సూపర్ -స్పెషాలిటీస్ విభాగాల కు చెందిన వారి) సేవల ను రెసిడెంట్స్ హోదా లో వినియోగించుకొంటూ ఉండవచ్చును.

డాక్టర్లు, నర్సులు, మరియు ఈ రంగానికి చెందినటువంటి ఇతరత్రా వృత్తి నిపుణులు కోవిడ్ నిర్వహణ కు ముఖ్యాధారం గా ఉన్నారు; అంతేకాదు, వారు ముందు వరుస లో నిలబడి సేవల ను అందిస్తున్న సిబ్బంది గా కూడా పేరు ను తెచ్చుకొన్నారు.

రోగుల అవసరాల ను చాలా చక్క గా తీర్చడానికి గాను వీరు తగినంత సంఖ్య లో అందుబాటు లో ఉండడమనేది ఎంతో ముఖ్యం. వైద్య సముదాయం అత్యంత సమర్పణ భావం తో చేస్తున్న ప్రశంసా యోగ్యమైనటువంటి పని ని సముచిత రీతి లో గుర్తించడం జరిగింది.

డాక్టర్ లు/ నర్సు ల సేవల ను కోవిడ్ విధుల లో వినియోగించుకోవడానికి వీలు గా కేంద్ర ప్రభుత్వం 2020 వ సంవత్సరం జూన్ 16న మార్గదర్శక సూత్రాల ను జారీ చేసింది. కోవిడ్ నిర్వహణ కు అవసరమైన సదుపాయాల ను, మానవ వనరుల ను పెంచడానికి 15,000 కోట్ల రూపాయల విలువ కలిగిన ఒక ప్రత్యేకమైనటువంటి సార్వజనిక ఆరోగ్య అత్యవసర ఆలంబన ను కేంద్ర ప్రభుత్వం సమకూర్చడం జరిగింది. ఈ ప్రక్రియ ద్వారా నేషనల్ హెల్త్ మిశన్ లో భాగం గా సిబ్బంది ని రంగం లోకి దించడం తో, అదనం గా 2206 మంది స్పెశలిస్టుల ను, 4685 మంది వైద్య అధికారుల ను, 25593 మంది స్టాఫ్ నర్సుల ను భర్తీ చేసుకోవడమైంది.

-కీలక నిర్ణయాల తాలూకు పూర్తి వివరాలు :

-ఎ. సడలింపు/సౌకర్య కల్పన/విస్తరణ:

ఎన్ఇఇటి- పిజి ని కనీసం 4 నెలల పాటు వాయిదా వేయడం:

కోవిడ్-19 మరో సారి విజృంభించిన దరిమిలా ఏర్పడిన స్థితి ని పరిశీలన లోకి తీసుకొని ఎన్ఇఇటి (పిజి) -2021 ని వాయిదా వేయడం జరిగింది. ఈ పరీక్ష ను 2021వ సంవత్సరం ఆగస్టు 31వ తేదీ కన్నా ముందు నిర్వహించబోవడం లేదు. పరీక్ష ను గురించి ప్రకటన చేసిన తరువాత దానిని నిర్వహించే కన్నా ముందు కనీసం ఒక నెల వ్యవధి ని ఇవ్వడం జరుగుతుంది.

ఎన్ఇఇటి కి హాజరు కాబోయే అభ్యర్థుల ను గుర్తించి వారిని ఈ ఆపత్కాలం లో కోవిడ్-19 సేవల రోజుల దళం లో చేరవలసిందిగా అభ్యర్థించడం లో రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు అన్ని ప్రయత్నాల ను చేయవలసి ఉంటుంది. ఈ ఎమ్ బిబిఎస్ డాక్టర్ ల సేవల ను కోవిడ్-19 నిర్వహణ లో ఉపయోగించుకోవచ్చును. రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ఇక మీదట మెడికల్ ఇంటర్న్ లను ఇంటర్న్‌షిప్ రొటేశన్ లో భాగం గా వారి ఫేకల్టీ పర్యవేక్షణ లో కోవిడ్ నిర్వహణ సంబంధి విధుల లో నియోగించుకోవచ్చును. ఎమ్ బిబిఎస్ చివరి సంవత్సరం విద్యార్థుల సేవల ను ఫేకల్టీ ద్వారా తగిన నేపథ్య దృష్టి, పర్యవేక్షణ ల అనంతరం తేలికపాటి కోవిడ్ కేసు ల పర్యవేక్షణ కు, టెలి-కన్సల్టేశన్ వంటి సేవల ను అందించడం కోసం వినియోగించుకోవచ్చును.

బి.ఎస్‌సి./ జిఎన్ఎమ్ అర్హత కలిగిన నర్సుల ను సీనియర్ డాక్టర్ లు మరియు నర్సు ల పర్యవేక్షణ లో పూర్తి కాలపు కోవిడ్ నర్సింగ్ విధుల లో వినియోగించుకోవచ్చును.

కోవిడ్ నిర్వహణ లో సేవల ను అందిస్తున్న వ్యక్తుల కు వారు కోవిడ్ డ్యూటీ లో కనీసం 100 రోజుల ను పూర్తి చేసిన తరువాత భవిష్యత్తు లో జరిపే ప్రభుత్వ రెగ్యులర్ నియామకాల లో ప్రాముఖ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది.

కోవిడ్ సంబంధిత కార్యాల లో నిమగ్నం కాదలుచుకున్న వైద్య విద్యార్థుల కు/వైద్య వృత్తి నిపుణుల కు టీకా మందు ను ఇప్పించడం జరుగుతుంది. ఇందువల్ల కోవిడ్-19 కి వ్యతిరేకం గా జరుగుతున్న యుద్ధం లో పాల్గొంటున్న ఆరోగ్య రంగ శ్రమికుల కు ఉద్దేశించిన ప్రభుత్వ బీమా పథకం తాలూకు రక్షణ వృత్తి నిపుణులు అందరికీ లభించినట్లు అవుతుంది.

కోవిడ్ విధుల లో కనీసం 100 రోజులు పాలుపంచుకోవడానికి సిద్ధపడి సంతకాలు పెట్టి ముందుకు వచ్చే, ఆ కార్యభారాన్ని విజయవంతం గా ముగించే వృత్తినిపుణులు అందరికీ భారత ప్రభుత్వం తరఫున ప్రైం మినిస్టర్స్ డిస్ టింగ్ విశ్ డ్ కోవిడ్ నేశనల్ సర్వీస్ సమ్మాన్ ను కూడా ఇవ్వడం జరుగుతుంది.

లాక్ డౌన్‌పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు?

ఢిల్లీ, మే 3: దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర సర్కారు తీసుకుంటున్న చర్యలు.. తీసుకోవాల్సిన చర్యలపై సుప్రీం కోర్టు ఎప్పటికప్పుడు విచారణ జరుపుతున్నది. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు విచారణ జరుపుతున్నది. తాజా విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర,రాష్ట్రాలు ఈ సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలంటూ సుప్రీం కోర్టు పలు సూచనలు చేసింది.

కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్నసమయంలో సామూహిక సమావేశాలు, వేడుకలు అన్నింటిని కూడా బ్యాన్ చేస్తూ నిర్ణయం తీసుకోవాలి. అలాగే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఆక్సీజన్ నిల్వలు అధికంగా ఉండేల చర్యలు తీసుకోండి. కోవిడ్ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయి కనుక లాక్ డౌన్ పై కూడా ఆలోచిస్తే మంచిదని అత్యున్నత ధర్మాసనం సూచించింది. వైద్య సిబ్బందికి ఈ సమయంలో అన్ని వసతులు కల్పించాలి. అంతేకాదు వారి ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలంటూ ఈ సందర్భంగా సుప్రీం కోర్టు సూచించింది.

హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం

హైదరాబాద్ , మే 3: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. ఉదయం నుంచి ఎండ దంచికొట్టింది. మధ్యాహ్నం సమయంలో వాతావరణం కాస్త చల్లబడింది. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, ఉప్పల్, తార్నాక, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, సంతోష్ నగర్, కోఠి, మెహిదీపట్నం, టోలిచౌకీ, లక్డికాపూల్, సోమాజిగూడ, ఖైరతాబాద్, మియాపూర్, కొండాపూర్, హైటెక్‌సిటీతో పాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడి, వర్షం కురియడంతో నగర ప్రజలు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలైన వికారాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ వర్షం దంచికొట్టింది.

ప్రజల అంచనాల మేరకు పనిచేస్తాం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ , మే 3: కొత్తూరు, జడ్చర్ల మున్సిపాలిటీలో టీఆర్ఎస్ పార్టీకి ఘన విజయం అందించిన ఓటర్లకు మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ట్విట్టర్ ద్వారా మంత్రి స్పందిస్తూ.. పార్టీకి విజయం అందించిన ఓటర్లకు ధన్యవాదాల న్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకున్న విశ్వాసానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల అంచనాల మేరకు టీఆర్ఎన్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకుగాను టీఆర్ఎస్ 7 వార్డులను కైవసం చేసుకుని జయకేతనం ఎగురవేసింది. ఐదు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 27 వార్డుల్లో టీఆర్ఎస్ 23 స్థానాలను కైవసం చేసుకుంది.

లింగోజిగూడ లో కాంగ్రెస్ గెలుపు - ధన్యవాదాలు తెలిపిన ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి

హైదరాబాద్ , మే 3:కర్మన్ ఘాట్ జి హెచ్ ఎంసి పరిధిలోని లింగోజిగూడ డివిజన్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది గత ఎన్నికల్లో గెలుపొందిన బీజేపీ అభ్యర్థి ఆకుల రమేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయకముందే మృతిచెందడంతో ఎన్నిక అనివార్యమైంది కాంగ్రెస్ పార్టీ నుండి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి బిజెపి నుండి ఆకుల అఖిల్ గౌడ్ తో పాటు ముగ్గురు ఇండిపెండెంట్లు పోటీలో ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి బిజెపి అభ్యర్థి అఖిల్ గౌడ్ పై 1272 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు ఎన్నికలకు ముందు బిజెపి పార్టీ ఏకగ్రీవం కోసం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కలవగా మానవతా దృక్పథంతో పోటీకి నిలబెట్టమని బిజెపి నాయకులకు హామీ ఇచ్చారు అక్కడి నుండే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఫోన్ చేసి ఏకగ్రీవం కోసం ప్రయత్నం చేశారు కానీ కాంగ్రెస్ పార్టీ పోటీలో నిలిచింది మొత్తం 48 వేల 203 ఓట్లకు గాను కేవలం 13 వేల 591 ఓట్లు పోలయ్యాయి 38 మంది పోస్టల్ బ్యాలెట్ వేయగా 33 కాంగ్రెస్కు 5 ఓట్లు చెల్లలేదు 101 నోటా 188 ఓట్లు చెల్లుబాటు కాలేదు.గెలిపించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులకు పాదాభివందనాలు,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డితన గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులకు పాదాభివందనం చేస్తున్నట్లు లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందిన ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గెలుపు రేవంత్ రెడ్డికి అంకితమన్నారు. ఇరవై ఒక్క సంవత్సరాల నుండి తనకు అండగా నిలిచి గెలుపు కోసం కృషిచేసిన పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకుల కృషి అభినందనీయమన్నారు. లింగోజిగూడ డివిజన్ లోతట్టు ప్రాంతం అయినందున గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు అనేక కాలనీలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర నష్టాన్ని గురయ్యారని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాలు జిహెచ్ఎంసి టాక్సిన్ రద్దు చేయాలని కౌన్సిల్ లో డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు .ప్రధాన సమస్యలు ప్రజాప్రతినిధుల సహకారంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తమ గెలుపు కోసం పార్టీలకతీతంగా కాలనీ సంక్షేమ సంఘాలు కృషి చేశారని తెలిపారు

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

వనపర్తి : ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ముందుకు సాగాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.

వనపర్తిలో సమీకృత మార్కెట్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు.

ప్రజల అవసరాల మేరకు మౌలిక వసతుల కల్పన జరగాలన్నది సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని తెలిపారు.

వనపర్తి నడిబొడ్డున రూ.19.50 కోట్లతో సమీకృత మార్కెట్ రెండంతస్తులతో 85 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తామన్నారు.

70 వ్యాపార దుకాణాలు, 120 కూరగాయల దుకాణాలు, సూపర్ మార్కెట్ , చిల్డ్రన్ పార్క్ , 28 నాన్ వెజ్ దుకాణాలు, పండ్ల దుకాణాలు ఇందులో ఉంటాయి.ఎకో పార్క్ సమీపంలో రూ.3 కోట్లతో వే సైడ్ మార్కెట్, రూ.కోటి 40 లక్షలతో పాత బస్టాండ్ లో మరో సమీకృత మార్కెట్ నిర్మాణం చేపడుతామన్నారు.

వనపర్తి జనాభా భవిష్యత్ లో 3, 4 లక్షలకు చేరుకున్నా ఇబ్బంది లేకుండా పనులు చేస్తున్నామని మంత్రి తెలిపారు. నాగవరం సమీపంలో మరో మార్కెట్ నిర్మాణం చేస్తాం.ఎక్కడి ప్రజలకు అక్కడ అన్నీ అందుబాటులో ఉండాలన్నదే మా అలోచన అన్నారు. ఇంకా పలు అభివృద్ధి పనులు త్వరలో చేపడుతామని మంత్రి స్పష్టం చేశారు. కరోనా నేపథ్యంలో అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

కరోనాతో మాజీ ఎంపీ సబ్బం హరి కన్నుమూత



విశాఖపట్టణం, మే 3:: కరోనాతో ఇప్పటికే పలువురు నాయకులు మరణించగా, తాజాగా ఆంధ్రప్రదేశ్ చెందిన మాజీ ఎంపీ సబ్బం హరి(69) కన్నుమూశారు. ఏప్రిల్ 15వ తేదీన సబ్బం హరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ కాగా, మూడు రోజుల పాటు హోం క్వారంటైన్‌లో ఉన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో.. వైద్యుల సూచన మేరకు వైజాగ్ అపోలో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. హరికి ఇప్పటికే అనారోగ్య సమస్యలు ఉండటంతో వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. మొత్తానికి ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి సోమవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు.సబ్బం హరి మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సబ్బం హరి విశాఖ మేయర్‌గా, అనకాపల్లి కాంగ్రెస్ ఎంపీగా సేవలందించారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

చరిత్రలో నేటినిజం



నాగాలాండ్ రాష్ట్రప్రభుత్వ కోరిక మేరకు 10 ఐసొలేషన్ కోచ్‌లను వెంటనే తరలించడం ప్రారంభించిన రైల్వే

హైదరాబాద్ , మే 3:కోవిడ్ పై దేశం సాగిస్తున్న ఉమ్మడి పోరాట సామార్థ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు రైల్వే మంత్రిత్వశాఖ తన బహుముఖ చొరవలో భాగంగా 64 వేల పడకలతో 4000 ఐసొలేషన్ కోచ్‌లను సిద్ధం చేసింది.

రాష్ట్రాలతో కలిసి ఉమ్మడిగా పనిచేసేందుకు, రాష్ట్రాలకు వీలైనంత త్వరగా చేరుకునేందుకు రైల్వే శాఖ తన కార్యాచరణను వికేంద్రీ కరించింది. ఇందుకు అనుగుణంగా ఆయా జోన్లు, డివిజన్లకు అవి కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందాలకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టేందుకు సాధికారత కల్పించింది.

ఈ ఐసొలేషన్ కోచ్‌లను భారతీయ రైల్వే నెట్ వర్క్‌లో వీలైనంత త్వరగా తరలించి ఆయా ప్రదేశాలకు చేర్చడానికి అవకాశం ఉంది.లఇందుకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల డిమాండ్‌ను అనుసరించి ప్రస్తుతం 213 కోవిడ్ చికిత్సా కోచ్‌లను రాష్ట్రాలకు అప్పగించారు. వీటిలో బెడ్ల సంఖ్య 3400.ఐసొలేషన్ కోచ్‌లు ప్రస్తుతం ఢిల్లీ, మహారాష్ట్ర (అజినిఐసిడి, నంద్రుబార్), మధ్యప్రదేశ్ (ఇండోర్ సమీపంలోని తిహి)లలో వాడుతున్నారు. తాజాగా నాగాలాండ్ రాష్ట్రప్రభుత్వం నుంచి ఐసొలేషన్ కోచ్‌ల కోసం అభ్యర్థన వచ్చింది. అందుకు అనుగుణంగా రైల్వే వెంటనే స్పందించి 10 ఐసొలేషన్ కోచ్‌లను దిమాపూర్ లో ఉంచింది.

భారతీయ రైల్వే ఉత్తరప్రదేశ్ లోని ఫైజాబాద్, భడోహి, వారణాశి, బరేలి, నజీబాబాద్‌లలో 5 కోచ్‌లను నిలిపింది. జిల్లా అధికారుల కోరిక మేరకు ఐసొలేషన్ కోచ్‌లను నందద్రుబార్‌నుంచి పాల్‌ఘార్ కు తరలిస్తున్నారు. జబల్‌పూర్ లో కూడా ఐసొలేషన్ కోచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

ఢిల్లీ, యుపి, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ఐసొలేషన్ కోచ్‌ల ఉపయోగం పరిస్థితి కింద పేర్కొన్న విధంగా ఉంది.

నంద్రుబార్ (మహారాష్ట్ర)లో గత కొద్ది రోజులలో 6 కొత్త కేసులను నమోదు చేసుకున్నారు, ముగ్గురు పేషెంట్లను ఐసొలేషన్ గడువు ముగిసిన తర్వాత ఇంటికి పంపారు. 35 మంది కోవిడ్ పేషెంట్లు ప్రస్తుతం కోవిడ్ సదుపాయం పొందుతున్నారు. మొత్తం మీద ఇప్పటివరకు 95 అడ్మిషన్లు నమోదు చేశారు. ఆ తర్వాత 60 మందిని రాష్ట్ర ఆరోగ్య అధికారులు వారి ఆరోగ్యం కుదుట పడిన తర్వాత ఇంటికి పంపారు. ఇప్పటికీ 343 పడకలు అందుబాటులో ఉన్నాయి. రైల్వేశాఖ 11 కోవిడ్ కేర్ కోచ్‌లను అజిని ఐలండ్ కంటైనర్‌డిపో వద్ద నిలిపి ఉంచింది. (ఒక కోచ్‌ను వైద్య సిబ్బంది, సరఫరాల కోసం కేటాయించారు). వీటని నాగపూర్ మునిసిపల్ కార్పొరేషన్‌కు అప్పగించింది.

ఇక మధ్యప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం నుంచి 2 కోచ్‌లకు డిమాండ్ వచ్చింది. పశ్చిమ రైల్వేకి చెందిన రత్లాం డివిజన్ ఇండోర్ సమీపంలోని తిహి వద్ద 22 కోచ్‌లను ఏర్పాటు చేసింది. ఇవి 320 బెడ్ల సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఇప్పటివరకు ఇక్కడ 12 మంది పేషెంట్లను చేర్చుకున్నారు. ఇందులో 308 బెడ్లు భోపాల్ వద్ద అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ 20 కోచ్‌లు నిలిపిఉంచారు. ఇందులో 21 మందిని చేర్చుకున్నారు. నలుగురు పేషెంట్లను కోలుకున్న అనంతరం ఇంటికి పంపారు. ఇక్కడ ఇంకా 275 బెడ్లు అందుబాటులో ఉన్నాయి.

ఢిల్లీలో రాష్ట్రప్రభుత్వం 75 కోవిడ్ కేర్ కోచ్‌లు కావాలంటూ చేఇన డిమాండ్‌ను రైల్వే శాఖ పూర్తిగా తీర్చింది.

ఈ కోచ్‌ల సామర్థ్యం 1200 ల బెడ్లు. 50 కోచ్‌లను షాకూర్ బస్తి వద్ద నిలిపి ఉంచగా 25 కోచ్‌లను ఆనంద్ విహార్ స్టేషన్ వద్ద ఉంచారు. ప్రస్తుతం నలుగురిని అడ్మిట్ చేసుకున్నారు. ఒక పేషెంట్‌ను డిశ్చార్జి చేశారు. 1196 బెడ్లు ఇంకా అందుబాటులో ఉన్నాయి.

కోవిడ్ కేర్ కోచ్‌ల వినియోగానికి సంబంధించి పైన పేర్కొన్న సమాచారం రికార్డులలోని తాజా సమాచారం ఆధారంగా రూపొందించినది. మొత్తం 123 మందిని కోవిడ్ కేర్ కోచ్‌లలో అడ్మిట్ చేసుకోగా 62 మంది ఆ తర్వాత డిశ్చార్జి చేశారు. ప్రస్తుతం 61 మంది కోవిడ్ పేషెంట్లు ఐసొలేషన్ కోచ్‌లను వాడుకుంటున్నారు. దిమాపూర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన కోచ్‌ల సామర్థ్యంతో సహా 3200 బెడ్లు ఈ కోవిడ్ కేర్ కోచ్‌లలో అందుబాటులో ఉన్నాయి.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం కోచ్‌ల కోసం అభ్యర్థించకపోయినప్పటికీ, ఫైజాబాద్, భడోహి, వారణాశి, బరేలి,నిజామాబాద్‌లలో మొత్తం 800 బెడ్లు (50 కోచ్‌లలో) అందుబాటులో ఉంచారు.

అస్సాం ప్రభుత్వం 150 కోవిడ్ కోచ్‌లను వివిధ స్టేషన్లలో సిద్ధంగా ఉంచాల్సిందిగా కోరింది. వీటిని ఇంకా ఏర్పాటు చేయనప్పటికీ, అవసరమైనపుడు కామాఖ్య, (గువాహటి), లుమ్‌డింగ్, న్యూ బొంగైగామ్, సిల్చార్, బదదర్‌పూర్, దిబ్రూఘడ్‌లలో ఈ కోచ్‌లను ఏర్పాటు చేయాల్సిందిగా చేయాల్సిందిగా వారు సూచించారు.

కొవిడ్-19 చార్టింగ్ కోసం ఎస్‌యుటిఆర్ఏ మోడల్‌పై పనిచేస్తున్న శాస్త్రవేత్తలు

హైదరాబాద్ , మే 3:కొవిడ్-19 యొక్క పథాన్ని రూపొందించడానికి ఎస్‌యుటిఆర్ఏ మోడల్‌పై పనిచేస్తున్న శాస్త్రవేత్తలం.. మన గణిత నమూనా యొక్క అంచనాలకు సంబంధించిన కొన్ని వాస్తవాలను స్పష్టంగా ఎత్తి చూపించాలనుకుం టున్నాము. ప్రత్యేకించి వీటిలో కొన్ని తప్పుగా అర్థం చేసుకోబడ్డాయి మరియు తప్పుగా పేర్కొనబడ్డాయి. ఎస్‌యుటిఆర్ఏ మోడల్‌పై పనిచేసే శాస్త్రవేత్తలు మార్చిలో రెండవ వేవ్ గురించి హెచ్చరించినప్పటికీ వాటిని పట్టించుకోలేదని ఇటీవల కొన్ని మాధ్యమాలు పేర్కొన్నాయి. కానీ అది తప్పు.

జాతీయ విపత్తుపై ప్రతిస్పందనను సమన్వయం చేసే ప్రభుత్వంలోని సీనియర్ అధికారులలో ఒకరు మా ఇన్‌పుట్లను తెలుసుకోవడానికి ఏప్రిల్ 2 న ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ మూడవ వారంలో సెకండ్ వేవ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని మరియు రోజువారీ 1 లక్షల కేసుల వరకు ఉంటుందని ఎస్‌యుటిఆర్ఏ మోడల్‌పై మేము సూచించాము. దిగువ కారణాల వల్ల ఈ సందర్భంలో మోడల్ అంచనాలు తప్పుగా ఉన్నాయి.

వైరస్ వ్యాప్తిని అంచనా వేయడానికి మేము గణిత నమూనాపై పని చేస్తున్నాము. వైరస్ డైనమిక్స్ మరియు దాని ట్రాన్స్మిసిబిలిటీ కాలక్రమేణా గణనీయంగా మారనంతవరకు గణిత నమూనా భవిష్యత్తును కొంత నిశ్చయతతో మాత్రమే ఊహించగలదని గమనించడం ముఖ్యం. వివిధ విధాన నిర్ణయాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ దృశ్యాలను అంచనా వేయడానికి గణిత నమూనాలు కూడా ఒక యంత్రాంగాన్ని అందించగలవు.

కొవిడ్-19 విషయంలో వైరస్ యొక్క స్వభావం చాలా వేగంగా మారుతున్నట్లు స్పష్టమైంది. అటువంటి సందర్భంలో కొవిడ్-19 కోసం ఏదైనా అంచనా నిరంతరం సరిదిద్దబడాలి, కొన్నిసార్లు దాదాపు ప్రతిరోజూ అది జరగాలి.

మేము ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాము. మా సూచనలను, నివేదికలను ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూలంగా స్వీకరించింది. సెకండ్ వేవ్ యొక్క ఖచ్చితమైన స్వభావాన్ని మేము ముందే ఊహించలేనప్పటికీ, దాని భవిష్యత్ పథాన్ని బాగా అంచనా వేయడానికి మేము మా ప్రయత్నాలను కొనసాగిస్తాము.

పత్రికా స్వేచ్ఛయే ప్రగతికి సోపానం..!

(03 మే 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం' సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా ఐరాస సారథ్యంలో ప్రతి ఏటా 03 మే రోజున 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం' నిర్వహించుట ఆనవాతీగా వస్తున్నది. 1991లో యునెస్కో నిర్వహించిన పత్రికా స్వేచ్ఛ సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం ఐరాస జనరల్ అసెంబ్లీ 1993లో 03 మే రోజున ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం జరుపుకోవాలని నిర్ణయించారు. 30వ దినోత్సవాన్ని సభ్యదేశాల 03 మే 2021న ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం-2021 నినాదంగా 'ప్రజా సేవలో సమాచారం' అనే అంశాన్ని తీసుకున్నారు. పత్రికలు ప్రజా గొంతుకలుగా ఎనలేని సేవలను అందిస్తున్నాయి. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రభుత్వ పథకాల విశ్లేషణలు/ విమర్శలు, అనుకూల ప్రతికూలతలు, అవినీతిపరులు/ స్కామ్ బండారాల్ని బయట పెట్టడం, మానవ హక్కుల పరిరక్షణ సేవలు, విజ్ఞాన/వినోద/క్రీడ/రాజకీయ సమాచార వితరణలు, ప్రజా సమస్యలకు గళం కలపడం లాంటి అంశాల్లో పత్రికలు అద్వితీయ సేవలు అనుదినం అందిస్తున్నాయి. కరోనా రెండవ వేవ్ విజృంభన అకాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలై కావడం, జీవన చక్రం సజావుగా సాగేలా చూడడం, ప్రజలకు నిరంతరం అవసర సేవలను అందించడం లాంటి సేవలను పత్రికలు బాధ్యతగా అందిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన మౌళిక సూత్రాలు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ చర్యలు, పత్రికల స్వతంత్రతను కాపాడటం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన జర్నలిస్టులకు నివాళులు అర్పించడం లాంటి చర్యలను ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం వేదికలను వాడుకుంటారు. 'కరోనా-పాండెమిక్' సంక్షోభంలో 'ఇన్ఫో-డెమిక్' తరహాలో పత్రికలు ప్రజలను చైతన్య పరచడం, కరోనా క్రమశిక్షణలను వివరించడం జరుగుతున్నది. నేటి పత్రికలు తమ తమ స్వంత ఎజెండాలు/అనుబంధాలతో ప్రజలకు నమ్మదగిన సమాచారాన్ని అందించడంలో విఫలం అవుతున్నాయనే విమర్శలను మూట కట్టుకుంటున్నాయి. కరోనా సోకిన వారి పరిస్థితి కన్న కరోనా వార్తలను చూసి ప్రజలు భయకంపితులు కావడం జరుగుతోంది. జర్నలిస్టుల విధి నిర్వహణ పలు సందర్భాల్లో ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా కూడా మారే అవకాశం ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా అధిక దేశాల్లో పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లుతున్నది.

అంతర్జాతీయ స్వచ్ఛంధ సంస్థ 'రిపోర్టర్స్ విథవుట్ బార్డర్స్ (రిపోర్టర్స్ సాన్స్ ఫ్రాంటీయర్స్, ఆర్‌యస్‌యఫ్)' 20 ఏప్రిల్‌న విడుదల చేసిన 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక-2021 (వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్-2021)' నివేదిక ఆధారంగా ప్రపంచంలోని 180 దేశాల్లో భారతదేశం 'ప్రమాదకర పత్రికా స్వేచ్ఛ'గల దేశాల వర్గంలో చేరి 142వ (ర్యాంకు) స్థానంలో నిలిచిందని వెల్లడించింది. పత్రికా స్వేచ్ఛ జాబితాలో 2002లో 80వ స్థానంలో ఉన్న ఇండియా, 2010లో 122, 2012లో 131 మరియు 2016లో 133వ స్థానానికి క్రమంగా పడిపోవడం జరిగింది. ప్రస్తుత బిజెపి ప్రభుత్వ పత్రికా వ్యతిరేక విధానాలతో కొందరిని జాతి-వ్యతిరేక జర్నలిస్టులుగా ముద్ర వేసి బెదిరింపులు, పత్రికల గొంతులను నొక్కడం, పత్రికారంగంపై ఆదిపత్య ధోరిణి పెరిగాయనే కారణాలను సంస్థ ప్రకటించింది. ప్రభుత్వ ధోరిణిని విమర్శించే పత్రికా యాజమాన్యాలు, విలేకరులు మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టుల విధులకు ఆటంకంగా నిలుస్తూ, ప్రభుత్వంపై విమర్శనాత్మక వ్యాసాలను రచించే వారిపై కక్ష కడుతూ, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తోందని నివేదిక తెలియజేసింది. పత్రికా విలేకరుల కదలికలపై నిఘా పెట్టడం, పోలీసుల బెదిరింపులు, రాజకీయ నాయకులు నిఘా పట్టడం, హింసా ప్రవృత్తిని కనబర్చడం, నేర గ్రూపుల హింసలు మరియు అవినీతి అధికారులు/రాజకీయ నాయకుల బెదిరింపులు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నాయని తెలిపింది. హిందుత్వ భావనలతో పత్రికా స్వేచ్ఛకు అడ్డుతగులుతూ, కొందరు విలేకరుల ప్రాణాలు తీసే స్థాయికి హింసా ధోరిణి పెరిగిందని నివేదిక వివరించింది. కరోనా నిబంధనల పేరుతో గత సంవత్సర కాలంగా పత్రిక విలేకరులపై దాడులు పెరిగాయని, కాశ్మీర్‌లో పోలీసులు, మిలిటరీ మరియు పారామిలటరీ దాడులతో పత్రికా స్వేచ్ఛ పతన స్థాయిలోకి పడిపోయిందని వెల్లడించింది.

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో ఉన్న 180 దేశాల్లోని 12 దేశాలు (7 శాతం) మాత్రమే ప్రత్రికా స్వేచ్ఛను పూర్తిగా అనుభవిస్తున్నాయని నివేదిక తెలియజేసింది. సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం 73 దేశాల్లో పత్రికా గొంతు పూర్తిగా (వెరీ బ్యాడ్) నొక్కడం జరుగుతోందని, భారత్ లాంటి 59 దేశాల్లో పాక్షికంగా (బ్యాడ్) విఘాతం కలుగుతోందని వర్గీకరించింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో 1వ స్థానంలో నార్వే, 2వ స్థానంలో ఫిన్‌లాండ్, 3వ స్థానంలో స్వీడెన్, 4వ స్థానంలో డెన్మార్క్ మరియు 5వ స్థానంలో కోస్టా రికా దేశాలు సగర్వంగా నిలిచాయి. జాబితా చివరలో 180వ స్థానంలో ఎరిత్రియా, 179వ స్థానంలో దక్షిణ కొరియా, 178వ స్థానంలో తుర్కమెనిస్థాన్, 177వ స్థానంలో చైనా పత్రికా స్వేచ్ఛలో పాతాళంలో నిలిచాయి. భారతదేశం 142వ స్థానంలో నిలువగా పొరుగు దేశాలు నేపాల్ 106వ స్థానం, శ్రీలంక 127, మియాన్మార్ 140, పాకిస్థాన్ 145 మరియు బంగ్లాదేశ్ 152వ స్థానాల్లో ఉండడం జరిగింది. పత్రికా స్వేచ్ఛకు విలువ ఉన్నపుడే ప్రభుత్వ పథకాల్లో, వ్యవస్థలో జరుగుతున్న లోపాలు బయట పడతాయని గమనించాలి. పత్రికా స్వేచ్ఛకు పట్టం కట్టిన దేశాల్లో అవినీతి అంతం కావడం, సుపరిపాలన సాధ్యపడడం మరియు ప్రజానీకానికి మేలు జరగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయని గుర్తుంచుకోవాలి. పత్రికా గొంతును నులిమితే అన్యాయానికి పట్టాభిషేకం చేసినట్లే అని గమనించాలి. పత్రికలే ప్రజల గొంతులు, సమాచార మాధ్యమాలే అన్యాయ అంత సంకేతాలని అందరం నమ్ముదాం. పత్రికా స్వేచ్ఛను పెంచి పోషిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నత్రజని కేంద్రాలను ఆక్సిజన్ ప్లాంట్లుగా మార్చే ప్రగతిపై ప్రధాని సమీక్ష

హైదరాబాద్ , మే 3:కోవిడ్-19 మహమ్మారి పరిస్థితుల మధ్య వైద్య ఆక్సిజన్ అవసరాన్ని ప్రభుత్వం పూర్తిగా పరిగణనలోకి తీసుకుంది. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ ఉత్పత్తి పెంపు దిశగా ప్రస్తుతం నత్రజని ఉత్పత్తి కేంద్రాలను ఆక్సిజన్ ప్లాంట్లుగా మార్పిడి చేయడంలోగల సాధ్యాసాధ్యాలను పరిశీలించింది. తదనుగుణంగా వివిధ పరిశ్రమలలోగల ఇటువంటి నత్రజని తయారీ కేంద్రాలను గుర్తించి, వాటిని ఆక్సిజన్ ఉత్పత్తికి కేటాయించేలా చర్యలు చేపట్టింది. ఈ మేరకు ప్రస్తుతం 'పీఎస్ఏ' నత్రజని ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్లను ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్లుగా మార్చడంపై ప్రధాని అధ్యక్షతన ఏర్పాటైన సమావేశం చర్చించింది. ఇందుకోసం నత్రజని తయారీ ప్లాంట్లలో ఆక్సిజన్ తయారుచేయాలంటే ప్రస్తుతం వాటిలో వాడే "కర్బన అణుసంబంధ జల్లెడ" (సీఎంఎస్)ల స్థానంలో "జియోలైట్ అణుసంబంధ జల్లెడ" (జడ్ఎంఎస్)లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఆ మేరకు 'సీఎంఎస్' బదులు 'జడ్ఎంఎస్'ను అమర్చడంతోపాటు 'ఆక్సిజన్ ఎనలైజర్, కంట్రోల్ పానెల్ సిస్టమ్, ఫ్లోవాల్వ్స్' వంటి కొన్ని ఇతర మార్పులు చేపట్టడం ద్వారా నత్రజని తయారీ ప్లాంట్లను ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలుగా మార్పిడి చేయవచ్చు.

పరిశ్రమలతో చర్చల అనంతరం ఇప్పటిదాకా 14 పరిశ్రమలను ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో నత్రజని ప్లాంట్ల మార్పిడి ప్రగతి పథంలో సాగుతోంది. దీనికితోడు పారిశ్రామిక సంఘాల సాయంతో మరో 37 నత్రజని ప్లాంట్లను కూడా గుర్తించారు.

ఇలా మార్పిడి చేసిన ప్లాంట్లను సమీపంలోని ఆస్పత్రులకు తరలించవచ్చు. ఒకవేళ ప్లాంటును మార్చడం సాధ్యంకాని పక్షంలో అక్కడికక్కడే ఆక్సిజన్ తయారీకోసం వాడుకోవచ్చు.

తద్వారా ప్రాణవాయువును ప్రత్యేక ఉపకరణాలు లేదా సిలిండర్ల ద్వారా ఆస్పత్రులకు రవాణా చేయవచ్చు. ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి, మంత్రిమండలి కార్యదర్శి, దేశీయాంగ శాఖ కార్యదర్శి, రోడ్డు రవాణా-జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి, ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఢిల్లీలో కోవిడ్-19 పరిస్థితిని సమీక్షించిన కేబినెట్ కార్యదర్శి

హైదరాబాద్ , మే 3:దేశ రాజధాని ఢిల్లీలో కోవిడ్ -19 సంసిద్ధతకు సంబంధించిన వివిధ అంశాలను భారత ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి శ్రీ రాజీవ్ గౌబా ఈ రోజు సమీక్షించారు. ఈ సమావేశానికి ఈ హోంశాఖ కార్యదర్శి డాక్టర్ వి.కె. పాల్, నీతి ఆయోగ్ సభ్యుడు, ఢిల్లీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు మరియు ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు మరియు ఎన్ డి ఎం సి చైర్మన్ హాజరయ్యారు. క్రియాశీల కేసులు, మరణాలు మరియు పాజిటివిటీ రేటు,వైద్య మౌలిక సదుపాయాల లభ్యత, విస్తరణ ప్రణాళికలు; ఆక్సిజన్ లభ్యత ; ఇంటి ఐసోలేషన్ విధానాలు, హెల్ప్‌లైన్; అంబులెన్స్ సేవలు; పరీక్షలకు సంబందించిన తాజా పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వివరించారు.

కోవిడ్ పడకలు, ఐసియులు మరియు వెంటిలేటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి ఢిల్లీలో వైద్య మౌలిక సదుపాయాలను త్వరగా పెంచాల్సిన అవసరం ఉందని క్యాబినెట్ కార్యదర్శి స్పష్టం చేశారు. కోవిడ్ పడకలు మరియు ఇతర సౌకర్యాలు /వైద్య సేవల లభ్యతపై సంబంధిత సమాచారాన్ని ప్రత్యేక వెబ్‌సైట్లు / యాప్ ల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరవె నవారికి సంబంధిత క్లినికల్ సమాచారాన్ని అందించడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేసి దానికి విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. దీనిలో తగిన సంఖ్యలో సిబ్బందిని నియమించి నిరంతర సేవలు అందించేలా చూడాలని అన్నారు. ఆక్సిజన్ లభ్యతకు సంబంధించిన సమస్యలపై ఆవేదన వ్యక్తం చేసిన కేబినెట్ కార్యదర్శి ఇటీవలి కాలంలో అవసరమైన ఆక్సిజన్ సకాలంలో లభించకపోవడంతో ప్రజలు తీవ్ర సమస్యను ఎదుర్కోవలసి వచ్చిందని అన్నారు. తమకు కేటాయించిన ఆక్సిజన్‌ను పొందేందుకు ఢిల్లీ ప్రభుత్వం అన్ని చర్యలను అమలు చేయాలనీ సూచించిన కార్యదర్శి వీటిని హేతుబద్ధంగా మరియు పారదర్శకంగా పంపిణీ చేసి అక్రమ మళ్లింపులు వృధాలను అరికట్టాలని అన్నారు. వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొని రావడానికి పదవీ విరమణ చేసిన వైద్య సిబ్బందిని నియమించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల సంఖ్యను పెంచి వాటి ఫలితాలు త్వరగా లభించేలా చూడాలని అన్నారు. గతంలో అమలు చేసిన విధంగా ఆసుపత్రుల్లో కోవిడ్ పడకల వివరాలను బోర్డుల ద్వారా తిరిగి ప్రదర్శించడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశాలు జారే చేశారు. వివిధ ఆసుపత్రులు, వైద్య కేంద్రాల్లో ఆక్సిజన్ వినియోగంపై సమీక్ష నిర్వహించాలని ఆరోగ్యశాఖ అదనపు కార్యదర్శి సూచించారు. ఢిల్లీలో పరిస్థితి తీవ్రతను ప్రస్తావించిన డాక్టర్ వి.కె. పాల్ రాజధానిలో వైద్య సదుపాయాలను మెరుగుపరచడానికి చిన్న నర్సింగ్ హోమ్‌లు మరియు ఆసుపత్రులను వినియోగంలోకి తేవాలని సిఫార్సు చేశారు. నిబంధనల ప్రకారం హోటళ్ళు, తగిన సౌకర్యాలు వున్న ప్రదేశాలలో కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించాలని ఆయన కోరారు. ఢిల్లీ ప్రభుత్వం నిర్వహిస్తున్న 24లీ7 హెల్ప్‌లైన్‌కు అనుబంధంగా, కోవిడ్ -19 రోగులకు స్వచ్ఛందంగా వైద్య సంప్రదింపులు అందించగల 50 మంది వైద్యులను అందించాలని ఢిల్లీ మెడికల్ అసోసియేషన్‌ను అభ్యర్థించాలని ఆయన సూచించారు. ఆక్సిజన్ సాంద్రతలు మరియు ఇతర వైద్య సదుపాయాల వినియోగం, వైద్య సౌకర్యాలపై హెల్ప్‌లైన్ / వైద్య నిపుణులు సలహాలు సూచనలు అందించేలా చూడాలని ఆయన అన్నారు.

వైద్యం కోసం వాయురూప ఆక్సిజన్ వాడకంపై ప్రధానమంత్రి సమీక్ష

హైదరాబాద్ , మే 3:ఆక్సిజన్ లభ్యత-సరఫరాల పెంపుదిశగా వినూత్న మార్గాన్వేషణపై ప్రధానమంత్రి మోదీ ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్య అవసరాలకు వాయురూప ఆక్సిజన్ వాడకంపై ఇవాళ నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఉక్కు కర్మాగారాలు, చమురుశుద్ధి కర్మాగారాలు, పెట్రో-రసాయన పరిశ్రమలు, అత్యుష్ణ జనిత ప్రక్రియలను వినియోగించే పరిశ్రమలు, విద్యుదుత్పత్తి కేంద్రాలు తదితరాల్లో ఆక్సిజన్ తయారీ యంత్రాగారాలు వాయురూప ఆక్సిజన్ తయారుచేసి, సొంతంగా వినియోగిస్తుంటాయి. ఇలాంటి వాయురూప ఆక్సిజన్‌ను వైద్య అవసరాల కోసం వాడుకునే వీలుంది.

ఈ దిశగా వ్యూహంలో భాగంగా- నిర్దిష్ట స్వచ్ఛతతో వాయురూప ఆక్సిజన్ ఉత్పత్తి చేసే పారిశ్రామిక సంస్థలను గుర్తించాలని సమావేశం నిర్ణయించింది. అలాగే వీటిలో నగరాలు/జన సమ్మర్ద ప్రాంతాలు/ డిమాండ్‌గల ప్రదేశాలకు సమీపాన ఉన్నవాటి జాబితా రూపొందించాలని తీర్మానించింది. ఆయా ఆక్సిజన్ వనరులకు దగ్గరగా ఆక్సిజన్ ఆధారిత పడకలతో తాత్కాలిక కోవిడ్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రయోగాత్మకంగా అటువంటి 5 ఆరోగ్య సదుపాయాల ఏర్పాటు ఇప్పటికే ప్రారంభం కాగా, అవన్నీ ఆశావహంగా ముందుకు సాగుతున్నాయి. ఈ ఆక్సిజన్ ప్లాంట్లను నిర్వహించే ప్రభుత్వరంగ లేదా ప్రైవేటు పారిశ్రామిక సంస్థలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇది సాధ్యమైంది.

తాజా వ్యూహం ప్రకారం ఆక్సిజన్ ప్లాంట్ల సమీపాన తాత్కాలిక ఆస్పత్రుల ఏర్పాటు ద్వారా స్వల్ప వ్యవధిలోనే 10,000 ఆక్సిజన్ ఆధారిత పడకలు అందుబాటులోకి వస్తాయని అంచనా. మహమ్మారి నియంత్రణలో భాగంగా ఇటువంటి మరిన్ని ఆరోగ్య సదుపాయాలు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలను ప్రోత్సహించాలని సమావేశం నిర్ణయించింది.

కాలంతో పరుగులు పెడుతూ గమ్యస్థానాలు చేరిన 20 ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు

హైదరాబాద్ , మే 3:అన్ని అడ్డంకులు, సమస్యలను అధిగమిస్తూ వివిధ రాష్ట్రాలకు అవసరమైన లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ (ఎల్ఎంఓ) ను సరఫరా చేయడానికి రైల్వేశాఖ నడుపుతున్న ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు పట్టాలపై పరుగులు తీస్తున్నాయి. ఇప్పటివరకు, భారత రైల్వే 76 ట్యాంకర్లలో 1125 మెట్రిక్ టన్నుల (సుమారు) లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ను దేశంలోని వివిధ రాష్ట్రాలకు రవాణా చేసింది. 20 ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు ఇప్పటికే తమ ప్రయాణాన్ని పూర్తి చేశాయి. మరో ఏడు ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు 27 ట్యాంకర్లలో 422 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌తోని గమ్యస్థానాలకు చేర్చడానికి నడుస్తున్నాయి. అతి తక్కువ సమయంలో వేగంగా రాష్ట్రాల నుంచి అందుతున్న అభ్యర్థనల మేరకు సాధ్యమైనంత ఎల్ఎంఓను అందించడానికి భారత రైల్వే ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లను నడుపుతోంది. .

దుర్గాపూర్ నుంచి బయలుదేరిన మూడవ ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ 120 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌తో 2021 మే 04 నన్యూ ఢిల్లీకి చేరుకుంటుంది.

అంగల్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి రెండవ ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ 60.23 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌తో బయలుదేరింది.

అంగూల్ (ఒరిస్సా), రూర్కెలా (ఒరిస్సా) నుంచి హర్యానా కు తన 4 వ, 5 వ ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు దాదాపు 72 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌ను తీసుకొనిరానున్నాయి. ఎన్‌సిఆర్ ప్రాంత అవసరాల కోసం గుర్గావ్ కు చేరవేయడానికి 85 టన్నులతో మరో ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ హపా (గుజరాత్) నుంచి బయలుదేరింది.

422.08 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌తో మధ్యప్రదేశ్ (4 వ), ఉత్తర ప్రదేశ్ (10 వ), తెలంగాణ, హర్యానా, న్యూఢిల్

నూతన కౌన్సిలర్లను అభినందించిన మంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ, మే 3: : నకిరేకల్ మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయం సాధించింది. అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కడుతూ ప్రజలు టీఆర్ఎస్‌ను దీవించారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి జగదీష్ రెడ్డిని కలిశారు. వారికి మంత్రి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు ఉన్నారు.

డీఎంకే ఎమ్మెల్యేలతో రేపు సాయంత్రం స్టాలిన్ సమావేశం..

చెన్నై, మే 3:: డీఎంకే అధినేత స్టాలిన్ అధ్యక్షతన ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం సాయంత్రం సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో స్టాలిన్‌ను తమ శాసనసభ పక్షనేతగా ఎన్నుకోనున్నట్లు తెలిసింది.

రేపు సాయంత్రం 6 గంటలకు అరివాలయం కలైగ్నార్ అరంగంలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరుగనుందని డీఎంకే ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ తెలిపారు.

పార్టీ తరఫున నూతనంగా ఎన్నికైన ప్రతి ఎమ్మెల్యే సమావేశానికి తప్పక హాజరుకావాలని పార్టీ అధ్యక్షుడు ఇప్పటికే సూచించారు.

తమిళనాడు శాసనసభకు జరిగిన ఎన్నికల్లో డీఎంకే ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. పదేళ్లపాటు ప్రతిపక్ష నేతగా ఉన్న స్టాలిన్ సమర్థవంతంగా పార్టీని నడిపించి ఎన్నికల్లో విజయ తీరాలకు చేర్చారు.

ఈ నెల 7న ఆయన సీఎంగా ప్రమాణస్వీకారం చేయనుండటంతో పార్టీ శ్రేణుల్లో ఆనంద వ్యక్తమవుతున్నది. 234 స్థానాలున్నతమిళనాడు శాసనసభకు గత నెల 6న ఎన్నికలు జరిగాయి.

ఆదివారం ఎన్నికల ఫలితాలు వెలువడగా డీఎంకే 133 స్థానాల్లో జయకేతనం ఎగురువేసి అధికారాన్ని కైవశం చేసుకుంది.

గ్రేటర్ ఉప ఎన్నికలలో బీజేపికి షాక్? లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ కైవసం..

హైదరాబాద్ , మే 3: గ్రేటర్ హైదరాబాద్ లో లింగోజీగూడ డివిజన్ కు జరిగిన ఉప ఎన్నికలో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. లింగోజిగూడ డివిజన్?లో జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి ఆకుల రమేష్ రెడ్డి అకాల మరణంతో ఉప ఎన్నిక జరిగిన విషయం విదితమే. ఇక్కడ్నుంచి పోటీ పెట్టొద్దని మంత్రి కేటీఆర్‌ను బీజేపీ ముఖ్య నేతలు రిక్వెస్ట్ చేయడంతో.. టీఆర్ఎస్ తరఫున ఎవర్నీ పెట్టలేదు. దీంతో మళ్లీ సిట్టింగ్ సీటు దక్కించుకోవచ్చన్న బీజేపీకి ఊహించని రీతిలో కాంగ్రెస్ షాకిచ్చింది. కాగా, లింగోజిగూడ ఉప ఎన్నికలో బీజేపీ నుంచి అభ్యర్థి మందుగుల అఖిల్ పవన్‌గౌడ్, కాంగ్రెస్ నుంచి దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా చాలిక చంద్రశేఖర్, జల్ల నాగార్జున, షేక్ ఫర్వేజ్ పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి దర్పేల్లి రాజశేఖర్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ తాజా విజయంతో బల్దియాలో కాంగ్రెస్ కార్పొరేట్ల సంఖ్య మూడుకు చేరుకుంది.

మరణించిన కుటుంబాలను పరామర్శించిన: మున్సిపల్ చైర్పర్సన్ మాధవి రాజు

రాజన్న సిరిసిల్ల, మే 3: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బూర రమేష్ , అలాగే మున్సిపల్ లో విలీనమైన శాత్రాజపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ఆలయ ఉద్యోగి బొందిల శివప్రసాద్ మరియు మాజీ కౌన్సిలర్ కూరగాయల శ్రీనివాస్ కుటుంబాలను వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో పగలు కూడా కర్ఫ్యూ..?

అమరావతి, మే 3: : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు పక్కా ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ చర్యల్లో భాగంగా ఏపీలో పగటి పూట కూడా కర్ఫ్యూ విధించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నైట్ కర్ఫ్యూ కొనసాగుతోంది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు నైట్ కర్ఫ్యూ అమల్లో ఉంది. నిన్న ఒక్కరోజే 23,997 పాజిటివ్ కేసులు నమోదు కావడంతో.. కరోనా ఉధృతిని తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. పగటి కర్ఫ్యూపై మరికాసేపట్లో ఏపీ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.

జల్ జీవన్ మిషన్ : వార్షిక ప్రణాళిక సమర్పించిన హిమాచల్ ప్రదేశ్

హైదరాబాద్ , మే 3:రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో వున్న ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కల్పించాలన్న లక్ష్యంతో హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం దీనికి సంబంధించి 2021-22 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ వార్షిక కార్యాచరణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జల్ జీవన్ మంత్రిత్వశాఖ కార్యదర్శి అధ్యక్షతన సమావేశమైన జాతీయ కమిటీకి సమర్పించింది. 2022 జూలై నాటికి ' హర్ ఘర్ జల్' లక్ష్యాన్ని 2022 జూలై నాటికి సాధిస్తామని హిమాచల్ ప్రదేశ్ పునరుద్ఘాటించింది.

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో 17.94 లక్షల కుటుంబాలు నివసిస్తున్నాయి. వీటిలో 13.02 లక్షల కుటుంబాలు (76.41%) మంచి నీటి కోసం కొళాయి కనెక్షన్ కలిగివున్నాయి. 2019 ఆగస్ట్ లో జల్ జీవన్ మిషన్ ప్రారంభమైన తరువాత రాష్ట్రంలో అయిదు లక్షలకు పైగా కొళాయి కనెక్షన్లను ఇచ్చారు. రాష్ట్రంలో ఇంతవరకు 8,458 గ్రామాలను ' హర్ ఘర్ జల్' గ్రామాలుగా ప్రకటించారు. దీనిప్రకారం ఈ గ్రామాల్లో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీరు సరఫరా అవుతోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో 2.08 లక్షల మంచి నీటి కనెక్షన్ లను ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని మరికొన్ని జిల్లాల్లో 100 % లక్ష్యాలను సాధించాలని రాష్ట్రం నిర్ణయించింది. ఇప్పటికే కిన్నర్, ఉనా, లహుల్ స్పిటి జిల్లాలను ' హర్ ఘర్ జల్' జిల్లాలుగా ప్రకటించారు. అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం పైపుల ద్వారా నీరు సరఫరా చేస్తోంది.

2024 నాటికి గ్రామీణ ప్రాంతంలో వున్న ప్రతి ఇంటికి పైపుల ద్వారా నీరు సరఫరా చేయాలన్న లక్ష్యంతో రాష్ట్రాలతో కలసి కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోంది. 2020-21లో కొళాయి కనెక్షన్లు ఇవ్వడానికి హిమాచల్ ప్రదేశ్ కు కేంద్రం 326 కోట్ల రూపాయలను గ్రాంటుగా కేటాయించింది. హిమాచల్ ప్రదేశ్ కేంద్ర గ్రాంటుగా 548 కోట్ల రూపాయలను పొందింది. ఈ మొత్తంలో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు కేంద్రం రాష్ట్రానికి విడుదల చేసిన 221 కోట్ల రూపాయలు కూడా వున్నాయి. 2021-22లో వివిధ పనులను చేపట్టడానికి కేంద్రం నుంచి రాష్ట్రానికి దాదాపు 700 కోట్ల రూపాయలు విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. జల్ జీవన్ మిషన్ కింద పనులను చేపట్టడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, 15 ఆర్థిక సంఘం గ్రాంటులు, ప్రత్యామ్నాయ అడవుల పెంపకం, స్థానిక ప్రాంతాల అభివృద్ధి లాంటి కార్యక్రమాల కింద నిధులను సమీకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రణాళికను పరిశీలించిన జాతీయ కమిటీ నీటి సరఫరా, వ్యర్థ జలాలను శుద్ధి చేసి తిరిగి వినియోగించడం, జలవనరులను పటిష్టం చేయడం లాంటి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించింది.

జల్ జీవన్ మిషన్ కింద 2021-22లో 50,011 కోట్ల బడ్జెట్ నిధులు కాకుండా అదనంగా 15వ ఆర్థిక సంఘం ఆర్ఎల్‌బి / పిఆర్ఐలకు నీటి సరఫరా, పారిశుధ్య నిధులు, రాష్ట్రాలకు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంటులు, రాష్ట్ర ప్రాజెక్టులకు అందే నిధుల రూపంలో కేటాయించిన 26,940 కోట్ల రూపాయలు అదనంగా అందుబాటులో ఉంటాయి. 2021-22లో దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో గృహాలకు మంచి నీటి సరఫరా చేయడానికి రూపొందించిన ప్రాజెక్టుల అమలుకు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయనున్నారు.

దీర్ఘ కాలంలో ప్రజలు జల్ జీవన్ మిషన్ కార్యక్రమాల అమలు బాధ్యతను తీసుకొనేలా చూడడానికి ప్రతి గ్రామానికి కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించి, నీటి సంఘాలను ఏర్పాటు చేయాలనీ జల్ జీవన్ మిషన్ మార్గదర్శకాలను రూపొందించింది. ప్రజలు భాగస్వాములు కావడంతో జల్ జీవన్ మిషన్ కార్యక్రమాలపై సరైన పర్యవేక్షణ ఉంటుంది.హిమాచల్ ప్రదేశ్ లో గ్రామాల విస్తీర్ణం తక్కువగా ఉండడంతో గ్రామ పంచాయతీ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేస్తున్నారు. ఇంతవరకు హిమాచర్ ప్రదేశ్ 3,213 గ్రామ స్థాయిలో మంచినీరు, పారిశుధ్య కమిటీలు ఏర్పాటు అయ్యాయి. 2021లో మిగిలిన 402 కమిటీలను ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతవరకు 16,645 గ్రామ కార్యాచరణ ప్రణాళికలు రూపొందాయి.

కార్యక్రమాల అమలు కోసం జిల్లా రాష్ట్ర స్థాయిలో నిపుణులు, సహాయ సిబ్బందిని నియమించాలని హిమాచల్ ప్రదేశ్ నిర్ణయించింది. ఇంజినీరింగ్, నీటి సంఘాల సభ్యులు, గ్రామా పంచాయతీ గ్రామ స్థాయిలో 36,131 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలను మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2021-22లో ప్లంబర్, ఫిట్టర్, ఎలెక్ట్రీషన్లుగా 4000 మంది స్థానికులకు శిక్షణ ఇస్తారు. శిక్షణ పొందిన సిబ్బందిని నీటి సరఫరా వ్యవస్థ నిర్వహణ కోసం వినియోగిస్తారు. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడమే కాకుండా యువతికి ఉపాధి లభిస్తుంది.

రాష్ట్ర/ జిల్లా స్థాయిలో నీటి నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్న జల్ జీవన్ మిషన్ ఈ అంశంలో ఎక్కువ మంది పాల్గొనేలా చూడడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. దీనికోసం ' జల్ శక్తి విభాగాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం అయిదుగురు మహిళలకు నీటి నాణ్యత పరీక్ష పరికరాల వినియోగంలో శిక్షణ ఇవ్వడంతో పాటు వీటిని సకాలంలో కొనుగోలు చేసి సరఫరా చేయడానికి ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. . నీటి నాణ్యతను పరిశీలించడానికి రాష్ట్రంలో 2021-22 లో 11 నూతన ప్రయోగశాలలను నెలకొల్పడానికి, 34 ప్రయోగశాలలకు జాతీయ గుర్తింపు పొందడానికి కృషి జరుగుతోంది.

రసాయన జీవ వ్యర్థాలను ప్రమాణాల ప్రకారం అరికట్టడానికి తగిన చర్యలను అమలు చేయాలని జాతీయ కమిటీ సూచించింది. కోవిడ్-19 పరిస్థితి, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి కొరత,నీటి కాలుష్య అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా కమిటీ సూచించింది. సురక్షిత నీటిని గృహాలకు సరఫరా చేయడం వల్ల పారిశుధ్య పరిస్థితి మెరుగుపడడమే కాకుండా బహిరంగ ప్రదేశాల్లో ఎక్కువ మంది గుమికూడకుండా చూడడానికి అవకాశం కలుగుతుంది. జల్ జీవన్ మిషన్ కింద అభివృద్ధి చేసిన సౌకర్యాలు సంవత్సరం పొడవునా పనిచేసేలా చూడడానికి క్షేత్ర స్థాయిలో పటిష్ట చర్యలను అమలు చేయాలని రాష్ట్రానికి జాతీయ కమిటీ సలహా ఇచ్చింది.

జల్ జీవన్ మిషన్ క్రింద రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు రూపొందించే వార్షిక కార్యాచరణ ప్రణాళికలను తాగునీరు మరియు పారిశుధ్య శాఖ కార్యదర్శి అధ్యక్షతన ఇతర మంత్రిత్వ శాఖలు / విభాగాలు మరియు నీతి ఆయోగ్ ప్రతినిధులు సభ్యులుగా ఉండే జాతీయ కమిటీ పరిశీలిస్తుంది. పరిశీలన తరువాత త్రైమాసిక పురోగతి మరియు ఎప్పటికప్పుడు చేసిన వ్యయం, తనిఖీల ఆధారంగా ఏడాది పొడవునా నిధులు విడుదల చేయబడతాయి.

బస్సులో నిండుగా జనం ఉంటేనే నడుపుతాం

హైదరాబాద్ , మే 3: ప్రయాణికులు బస్సులో నిండుగా ఉంటనే నడుపుతాం లేకుంటే రద్దు చేస్తామంటూ షాద్‌నగర్ డిపో మేనేజర్ శివశంకర్ అన్నారు. కరోనా నేపథ్యంలో బస్సులో ప్రజలు ఎక్కువగా ప్రయాణించడం లేదని అందువల్ల ఆర్టీసి నష్టం చేకూరుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం ముఖ్యం కాదు ఆర్టీసీ సంక్షేమం ముఖ్యమని అన్నారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురైన సమయపాలన పాటించే పనిలేదు. ఆర్టీసికి లాభం వచ్చినప్పుడే బస్సులు నడుపుతామని అన్నారు.

ప్రజల కష్టాలకు ఎవరు బాధ్యులు..

సమయ పాలన పాటించని ఆర్టీసి బస్సులు ఇష్టానుసారంగా నడిపిస్తే ప్రజల సమయ పాలన వల్ల ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసి బస్సులకు ప్రైవేట్ బస్సులకు తేడా ఏముందని అన్నారు. ఆర్టీసి ప్రభుత్వంతో ఎన్నో రకాల రాయితీలను పొంది కూడ ప్రజలకు ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. ఆర్టీసి నష్టాల్లో ఉందంటే ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో కోట్ల రూపాయలు నిధులు ఇచ్చి ఒక్క పక్క కాపాడుతుంటే ఆర్టీసి మాత్రం నిబంధనలను పాటించకుండా ప్రజల సౌకర్యాలకు గండీ కొడుతూ లాభేక్ష్య లేకుండా నడిపిస్తున్న కూడ ఆర్టీసి ఎందుకు నష్టాల్లో ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇవే సౌకర్యాలు ప్రైవేట్ బస్సు యజమాన్యాలకు అప్పగిస్తే మెరుగైన సౌకర్యాలు అందిస్తారని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఆర్టీసిపై ప్రభుత్వం గట్టి నిఘా వేస్తేనే ప్రజల సౌకర్యాలు కల్పిస్తారని అంటున్నారు.

శానిటైజర్ ఎక్కడ..

కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజల బాగోగుల ఆర్టీసి పట్టించుకోకుండా లాభాలు బాగానే చూస్తున్నారు తప్పా. బస్సుల్లో శానిటైజర్ చేయకుండా అపరిశుభ్రంగా బస్సులు నడపడంతో ప్రజల ప్రాణాలతో జలకాలట ఆడుతున్నారు. బస్సులలో శానిటైజర్ చేయకుండా నడిపిస్తున్నారని కింది స్థాయి సిబ్బంది చెబుతున్నా కూడ ఆర్టీసి యజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఎన్నో వస్తున్నాయి. ఈ విషయంపై ఆర్టీసిపై విజిలెన్స్ విభాగాన్ని దృష్టి పెట్టిస్తే తప్ప ఆర్టీసి సరిగ్గా నడవదని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పని చేయాలి కానీ ఆర్టీసి మాత్రం డబ్బులు ఖర్చు చేయకుండా ప్రజలకు కరోనా అంటించే విధంగా ఆర్టీసి వ్యవహరిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల ప్రాణాల కోసం అన్ని రకాల సదుపాయాలను అందిస్తు కరోనా కాటు నుండి ప్రజలను రక్షించేందుకు శాయశక్తుల కృషి చేస్తుంటే ఆర్టీసి అధికారులు మాత్రం దానికి బిన్నంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్ని ఏళుగా కూడ ప్రజల సౌకర్యాలు తీర్చలేక పోవడమే కాకుండా నష్టాలు చూపించడం ఆర్టీసి పని అయ్యిందని.. ప్రభుత్వం స్పందించి ఆర్టీసిపై చర్యలు చేపట్టాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రాహుల్ గాంధీ ప్రచారం చేసిన స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయిన కాంగ్రెస్

కోల్‌కతా, మే 3:: పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో కాంగ్రెస్, లెఫ్ట్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనం. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అడుగు పెట్టిన ప్రతి చోటా ఆ పార్టీ ఎలాంటి దుస్థితి అనుభవిస్తుందో కూడా ఈ ఎన్నికలు కళ్లకు కట్టాయి. రాహుల్ ప్రచారం చేసిన రెండు స్థానాల్లోనూ కాంగ్రెస్ డిపాజిట్లు కోల్పోయింది. ఇక మూడో ఫ్రంట్ అయితే పోటీ చేసిన వాటిలో 85 శాతం స్థానాల్లో డిపాజిట్ కూడా దక్కించుకోకపోవడం గమనార్హం.మూడో ఫ్రంట్ నుంచి పోటీ చేసిన వాళ్లలో మొత్తం 292 స్థానాలకుగాను కేవలం 42 మంది మాత్రమే డిపాజిట్లు దక్కించుకున్నారని ఎన్నికల ఫలితాలను విశ్లేషించిన న్యూస్ 18 చానెల్ వెల్లడించింది. మొత్తం ఓట్లలో ఓ అభ్యర్థి కనీసం 16.5 శాతం ఓట్లు పొందకపోతే ఆ వ్యక్తి తాను చెల్లించిన డిపాజిట్ కోల్పోతారు. దశాబ్దాల పాటు బెంగాల్‌ను ఏలిన లెఫ్ట్‌తోపాటు కాంగ్రెస్ కూడా కనీసం ఒక్క స్థానాన్ని దక్కించుకోలేకపోయాయి. ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ మాత్రం ఒక్కదాంట్లో గెలిచింది. కాంగ్రెస్‌కు ఇంకా జీర్ణించుకోలేని విషయం ఏమిటంటే.. తమ పార్టీ నేత, యువరాజు రాహుల్‌గాంధీ ప్రచారం నిర్వహించిన నక్సల్బరీ, గోల్పోఖర్ స్థానాలు రెండింట్లోనూ ఆ పార్టీకి డిపాజిట్లు దక్కలేదు. విచిత్రమేమిటంటే నక్సల్బరీ స్థానం పదేళ్లుగా కాంగ్రెస్ దగ్గరే ఉంది. అయితే ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్ మాలాకర్ మూడోస్థానానికి పరిమితమయ్యారు. ఆయనకు కేవలం 9 శాతం ఓట్లు వచ్చాయి.గోల్పోఖర్ కాంగ్రెస్ అభ్యర్థి కూడా 12 శాతం ఓట్లతో మూడోస్థానానికి పరిమితమయ్యారు.

మొత్తంగా చూస్తే లెఫ్ట్ 170 స్థానాల్లో పోటీ చేసి కేవలం 21 స్థానాల్లో డిపాజిట్లు దక్కించుకోగా.. కాంగ్రెస్ 90 స్థానాలకు గాను 11, ఐఎస్ఎఫ్ 30కిగాను 10 స్థానాల్లో డిపాజిట్లు దక్కించుకున్నాయి. ఐఎస్ఎఫ్ కాస్త నయం. ఒకదాంట్లో గెలిచి, నాలుగు స్థానాల్లో రెండోస్థానంలో నిలిచింది.

జర్నలిస్టులను కరోనా యోధులుగా ప్రకటించిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం

భోపాల్, మే 3:: కరోనా కేసులు పెరుగుదల నేపథ్యంలో ప్రభుత్వ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహమ్మారిపై పోరాటంలో ముందున్న జర్నలిస్టులను మధ్యప్రదేశ్‌లో 'ఫ్రంట్‌లైన్ వర్కర్స్' ప్రకటించారు. పాత్రికేయులు కరోనాపై పోరాటంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారని, గుర్తింపు పొందిన వారందరినీ కరోనా యోధులుగా ప్రకటించాలని నిర్ణయించినట్లు చెప్పారు. వారిని జాగ్రత్తగా చూసుకుంటామన్నారు. ఇప్పటికే ఒడిశా బిహార్ ముఖ్యమంత్రులు నవీన్ పట్నాయక్, నితీశ్‌కుమార్ సైతం ఆయా రాష్ట్రాల్లో పెరుగుతున్న కొవిడ్ కేసుల మధ్య నిరంతరాయంగా సేవలందిస్తున్న పాత్రికేయులను కొవిడ్ యోధులుగా ప్రకటించారు.

ఈ సందర్భంగా అవిశ్రాంతంగా సమాచారం చేరవేయడంతో పాటు కొవిడ్-19 సంబంధిత అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నారని ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా గత నెల రోజుల్లో 52 మంది జర్నలిస్టులు మృతి చెందారు. నెలలో సగటున ఇద్దరు జర్నలిస్టులు మహమ్మారి బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్సెప్షన్ స్టడీస్ నిర్వహించిన అధ్యయనంలో తేలింది. గతేడాది ఏప్రిల్ ఒకటి.. ఈ ఏడాది ఏప్రిల్ 20వ తేదీ మధ్య వంద మందికిపైగా జర్నలిస్టులు మహమ్మారి బారినపడి మృత్యువాతపడ్డారు. ఈ క్రమంలో జర్నలిస్టులను ఫ్రంట్‌లైన్ వారియర్ల జాబితాలో చేర్చి, ఇతర ఫ్రంట్‌లైన్ వర్కర్ల మాదిరిగా వ్యాక్సినేషన్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని ఎడిటర్స్ గిల్డ్ సైతం ఇటీవల కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

ఆక్సిజన్ మిగులు నిల్వల ఏర్పాటు : కేంద్రానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, మే 3:: అత్యవసర పరిస్థితులు ఎదురైతే వాడుకునేందుకు ఆక్సిజన్ మిగులు నిల్వలను సిద్ధం చేసుకోవాలని. రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో ఈ దిశగా చర్యలు చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆక్సిజన్ సరఫరాల గొలుసు దెబ్బతిన్నా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆక్సిజన్ నిల్వల స్థావరాలను వికేంద్రీకరించాలని స్పష్టం చేసింది. రాష్ట్రాలకు ఆక్సిజన్ సరఫరాలను కొనసాగిస్తునే నాలుగు రోజుల్లోగా ఎమర్జెన్సీ నిల్వలను ఏర్పాటు చేయాలని జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని బెంచ్ పేర్కొంది.

ఆక్సిజన్ ఎమర్జెన్సీ నిల్వలు తరుగుతున్న తీరును రియల్ టైమ్ లో సమీక్షిస్తూ తదనుగుణంగా చర్యలు చేపట్టాలని కోరింది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో వర్చువల్ కంట్రోల్ రూం ద్వారా సమీక్షించాలని సూచించింది. ఢిల్లీలో కొవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మే 3 అర్ధరాత్రిలోగా దేశ రాజధానిలో ఆక్సిజన్ సరఫరాల్లో లోటుపాట్లు చక్కదిద్దాలని కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. జాతీయ సంక్షోభం తలెత్తిన వేళ ప్రజల ప్రాణాలను కాపాడటం కీలకమని, ఇది ప్రభుత్వ బాధ్యతని సుప్రీం బెంచ్ స్పష్టం చేసింది. కొవిడ్-19 సెకండ్ వేవ్ వ్యాప్తి నేపథ్యంలో దవాఖానల్లో అడ్మిషన్లకు సంబంధించి రెండు వారాల్లోగా జాతీయ విధానానికి రూపకల్పన చేయాలని కూడా సుప్రీం కేంద్రాన్ని ఆదేశించింది.

ఎమ్మెల్యేగా ఓడిన మమత సీఎం పదవి చేపడుతారా..?

హైదరాబాద్ , మే 3: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పు ఇచ్చారు. మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబట్టి, మమత బెనర్జి స్వయంగా పోటీకి దిగిన నందిగ్రామ్‌లో మాత్రం ఆమెను ఓడించారు. మొత్తం 294 స్థానాలకుగాను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 214 స్థానాల్లో విజయం సాధించింది. కానీ నందిగ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతలో మమత పరాజయం మూటగట్టుకుంది. ఈ నేపథ్యంలో మమతాబెనర్జి ముఖ్యమంత్రి పదవి చేపడుతారా.. లేదా..? ఆమె ముఖ్యమంత్రి కావడానికి ఏ మేరకు అవకాశాలు ఉన్నాయి..? అనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. అయితే, మన రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం ఏ చట్టసభలో సభ్యత్వం లేకపోయినా మమత సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(4) ప్రకారం.. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోయినా మంత్రిగాగానీ, ముఖ్యమంత్రిగానీ కొనసాగవచ్చు.అయితే, ఈ అవకాశం కేవలం ఆరు నెలలు మాత్రమే ఉంటుంది. ఈ ఆరు నెలలో శాసనసభకుగానీ, శాసనమండలికిగానీ ఎన్నికవ్వాల్సిందే. లేదంటే పదవి నుంచి వైదొలగాల్సి ఉంటుంది. కాబట్టి మమతాబెనర్జి ప్రస్తుతానికైతే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయవచ్చు. ఆ తర్వాత ఆరు నెలల లోగా ఏదైనా ఒక అసెంబ్లీ స్థానాన్ని ఖాళీ చేయించి పోటీ చేసి గెలువవచ్చు.

గతంలోనూ ఇలాంటి పరిణామాలు..!

2011లో బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించినప్పుడు కూడా మమతాబెనర్జి లోక్‌సభ సభ్యురాలిగా ఉన్నారు. అయినా ఆమె ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఆ తర్వాత భవానీపూర్ ఎమ్మెల్యేతో రాజీనామా చేయించి ఉప ఎన్నికల్లో విజయం సాధించారు. 2017లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. తర్వాత ఎమ్మెల్సీగా గెలుపొందారు.

అయితే, ఉప ఎన్నికల్లో పోటీచేసి కూడా ఓడిపోతే మాత్రం మమతాబెనర్జి సీఎం పదవి నుంచి తప్పుకోవాల్సి వస్తుంది. కానీ, అలా జరిగే అవకాశం అత్యంత అరుదుగా మాత్రమే ఉంది. ఎందుకంటే అలాంటి ఘటన ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే చోటుచేసుకుంది. 2009లో అప్పటి జార్ఖండ్ సీఎం ఉప ఎన్నికల్లో తమర్ నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది.

యాదాద్రిని సందర్శించిన మంత్రి ఎర్రబెల్లి

యాదాద్రి భువనగిరి, మే 3: :యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని కోరినట్లు మంత్రి తెలిపారు.

కరోనాతో ప్రముఖ విద్యావేత్త కుమారస్వామి, రాజన్న గుడి విశ్రాంతి ఉద్యోగి గౌరీనాథ్ మృతి...

రాజన్న సిరిసిల్ల, మే 3: (నేటినిజం ప్రతినిధి):వేములవాడలో గత 37 సంవత్సరాల నుండి విద్యాభివృద్ధికి తోడ్పడి పలువురు విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చి దిద్దిన ప్రముఖ విద్యావేత్త వెంకటరమణ స్కూల్ వ్యవస్థాపకులు కుమారస్వామికరోనా బారిన పడి కొన్ని రోజులనుండి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. అలాగే రాజన్న ఆలయ విశ్రాంతి ఎ. ఈ.ఓ గౌరీనాథ కరోనాతొతుది శ్వాస విడిచారు .వీరి మృతిపట్లస్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య సంఘం ,విద్యార్థి సంఘం నాయకులు సంతాపం ప్రకటించారు, ఇది ఏమైనా వేములవాడ పట్టణంలో కరోనా మృతుల సంఖ్య పెరగడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు,

యూపీలో రాత్రి కర్ఫ్యూ పొడిగింపు.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

లక్నో, మే 3: : రాష్ట్రంలో రాత్రి కర్ఫ్యూను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 6 వరకు కర్ఫ్యూను పొడిగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

దీంతో రాష్ట్రంలోని 75 జిల్లాల్లో ఈ నెల 6 వరకు కర్ఫ్యూ నిబంధనలు అమలులో ఉండనున్నాయి. యూపీలో ఈ నెల 2వ తేదీ రాత్రి 8 గంటల నుంచి 4వ తేదీ ఉదయం 7 గంటల వరకు ప్రభుత్వం రాత్రి కర్ఫ్యూ విధించింది.రేపటి ఉదయంతో కర్ఫ్యూ ముగియనుండటంతో పొడిగిస్తూ ఆ రాష్ట్ర అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవనీత్ సెహ్గల్ ఉత్తర్వులు జారీ చేశారు.రాత్రి 8 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు యూపీలో రాత్రి కర్ఫ్యూ అమలు చేస్తున్నారు. అత్యవ సర సర్వీసులకు మినహాయింపు నిచ్చారు.కొన్ని వారాలుగా యూపీలో కొవిడ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే 3 లక్షలకుపైగా యాక్టివ్ కేసులున్నాయి.

దేశంలో అత్యధిక జనాభా గలిగిన యూపీలో కరోనా కట్టడి ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సవాలుగా మారింది.

అగ్నిమాపకదళ సేవలు అనన్యసామాన్యం..!

(04 మే 'అంతర్జాతీయ అగ్నిమాపక దళ దినం' సందర్భంగా)

తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ధైర్యమనే కవచం తొడుక్కొని మంటలను ఆర్పుతూ ప్రజలను మరియు వారి ఆస్తిపాస్తులను కాపాడే మహత్తర విధులను నిర్వహించే అగ్నిమాపకదళ సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేయాలనే సంకల్పంతో జె జె ఎడ్మండ్‌సన్ స్థాపించిన 'అంతర్జాతీయ అగ్నిమాపకదళ దినోత్సవాన్ని' ప్రతి ఏటా 04 మే రోజున ప్రపంచదేశాలు నిర్వహిస్తున్నాయి. 04 జనవరి 1999న ఆస్ట్రేలియాలోని విక్టోరియా అడవుల్లో మంటలను ఆర్పే క్రమంలో ఐదుగురు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోవడంతో వారి అద్వితీయ సేవలకు గుర్తుగా 04 మే రోజున ఈ దినోత్సవం పాటిస్తున్నారు. ప్రపంచ తొలి రోమన్ బటాలియన్ అగ్నిమాపకదళ కమాండర్‌గా సేవలు అందించిన సేయింట్ ఫ్లోరియన్ స్మారకార్థం ఈ రోజున 'సేయింట్ ఫ్లోరియన్స్ డే'గా కూడా పాటించబడుతున్నది. పట్టణ, గ్రామ, పర్యావరణ, రక్షణరంగ, పారిశ్రామిక, ఏవియేషన్, మోటార్ స్పోర్ట్స్ రంగాల్లో అగ్నిమాపకదళం ఎల్లవేళల సిద్ధంగా ఉంటూ ఎనలేని మానవీయ సేవలను చేస్తూ మానవాళి మనసులు దోచుకుంటున్నారు. మంటలను ఏకైక శత్రువులుగా భావించి ఆవాసాలు, అడవులు, పరిశ్రమలు, కార్యాలయాలు, సంస్థలను మంటల నుంచి కాపాడటమే లక్ష్యంగా నిస్వార్థ సేవలను అందించే అగ్నిమాపక దళానికి మనందరం రుణపడి ఉండాలి.

మంటల్ని ఆర్పే మహాయజ్ఞంలో క్షతగాత్రులకు సంఘీభావాన్ని తెలపడం మరియు అమరుల వీరులకు నివాళులు అర్పించడం మన కనీస కర్తవ్యం అని నమ్మాలి. దేశ మానవ వనరులను మరియు ఆస్తులను దగ్ధం కాకుండా కాపాడేందుకు మంటల్లోకి దూకి, మంటలతో పోరాడి, మంటలను మట్టి కరిపించి, సమాజహితానికి పాటుపడే దేశభక్తులుగా అగ్నిమాపకదళ సిబ్బంది మన ముందు ఆదర్శంగా నిలుస్తున్నారు. అగ్నికి సమయం, సందర్భం లేదు. సుశిక్షితులైన అగ్నిమాపకదళం మాత్రం ఎల్లవేళల సిద్ధంగా ఉంటూ, ఒక్క ఫోన్ కాల్‌తో నిమిషాల్లో అగ్ని ప్రమాద స్థలానికి కావలసిన పరికరాలతో చేరుతుంది. అంతర్జాతీయ అగ్నిమాపకదళ దినం రోజున సిబ్బంది, సామాన్య జనం నీలి (జల సంకేతం) మరియు ఎరుపు రంగు (మంటలకు సంకేతం) రిబ్బన్లను ధరించి అగ్నితో పోరులో అమరులకు శ్రద్ధాంజలి, కుటుంబ సభ్యులకు సంఘీభావం మరియు క్షతగాత్రులకు ప్రగాఢ సానుభూతి ప్రదర్శించాలి. సాధారణంగా మే మాసపు తొలి ఆదివారం రోజున మద్యాహ్నం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన సిబ్బంది మనశ్శాంతికి కొన్ని నిమిషాలు నిశ్శబ్దం పాటించే ఆచారం కూడా పాటించడం జరుగుతుంది.

భారతదేశ జనాభా ఆధారంగా 8,559 అగ్నిమాపక కేంద్రాల అవసరం ఉండగా, ప్రస్తుతం 2,987 కేంద్రాలు మాత్రమే సేవలు అందిస్తున్నాయి.సాధారణ ప్రజలకు అత్యవసర సేవలు అందించడానికి నేషనల్ ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్ 112, ఫైర్ 101, పోలీస్ 100, అంబులెన్స్ 102, ప్రకృతి విపత్తులు 108 టోల్ ఫ్రీ నెంబర్లు ప్రతి క్షణం అందుబాటులో ఉన్నాయి. అగ్నిమాపకదళంలో ప్రమాదకర పదార్థాల నిపుణులు, మంటలను ఆర్పే విభాగం, తాత్కాలిక అగ్నిమాపక సభ్యులు, స్వచ్ఛంధ కార్యకర్తలు, కార్చిచ్చు ఆర్పే విభాగం, భారీ పరికరాల నియంత్రణ చేసే విభాగం, అత్యవసర వైద్య విభాగం లాంటి పలు విభాగాల సభ్యులు ఉంటారు. దేశం, ప్రాంతం, వర్గం, మతం, కులం, భాష లాంటి భేదాలు లేకుండా అగ్నిమాపకదళం అనితరసాధ్య సేవలను అంకితభావం, త్యాగం, నిబద్ధత వంటి సూత్రాలను శ్వాసిస్తూ, మానవాళికి అనన్య సామాన్య సేవలు అందిస్తున్నారు. నేటి ఆధునిక యుగంలో అమెజాన్ మరియు ఆస్ట్రేలియా అడవుల్లో తరుచుగా సంభవించే కార్చిచ్చులు అగ్నిమాపకదళానికే కాకుండా ప్రభుత్వాలకు కూడా పెను సవాళుగా నిలుస్తూ, పర్యావరణానికి తీవ్ర విఘాతాన్ని కలిగిస్తున్నాయి. అడవుల్లో చెలరేగే కార్చిచ్చులో మానవాళి, ఆవాసాలు, ఆస్తులతో పాటు వణ్యప్రాణులు, హరితవనాలు, వన సంపదలను కూడా కాపాడటంలో అగ్నిమాపక యోధుల పాత్ర అనిర్వచనీయం. అగ్నిమాపకదళ సభ్యుల అద్వితీయ సేవలను మానవ సమాజం మరువకుండా, సర్వదా కృతజ్ఞతా పూర్వకంగా అభినందనలు తెలియజేద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అనారోగ్యంతో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మృతి...

రాజన్న సిరిసిల్ల, మే 3: (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పని ముత్తయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు, ముత్తయ్య వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేశాడు, అలాగే గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని నిర్వహించారు, ముత్తయ్య కుభార్య రాజవ్వ, నలుగురు కుమారులు ఇందులో ఓ కుమారుడు తిప్పని శ్రీనివాస్ సింగిల్విండో చైర్మన్ గా పని చేస్తున్నారు, గతంలో శ్రీనివాస్ ఎంపీపీగా, వైస్ ఎంపీపీ పని చేశారు, కోవిడ్ నిబంధనల మధ్య ముత్తయ్య అంతక్రియలు నిర్వహించారు,

కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలి...

–కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, మే 3: (నేటినిజం ప్రతినిధి):రాష్ట్రంలో నెలకొన్న విపత్కర పరిస్థితుల దృష్ట్యా కరోనా చికిత్సను వెంటనే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోవిలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న నేపథ్యంలో అనేక మంది పేద ప్రజలు ఈ వ్యాధికి గురై సరైన చికిత్స అందక తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన వైద్యం అందక కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేరి చికిత్స కొరకు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కరోనాను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చితే పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గనుందని అన్నారు. అదేవిధంగా కరోనా చికిత్సకు ఇంకా మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం కరుణ వలన చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించామని బీద ప్రజలకు కూడా సంపూర్ణలతో సమానంగా కార్పొరేట్ వైద్యం పొందాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు . రోజువారి టెస్టుల సంఖ్య పెంచితే కరోనాను అడ్డుకోవచ్చని అన్నారు. వేములవాడ వంద పడకల ఆస్పత్రి ఇంకా అందుబాటులోకి రాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని,కరోనా పాలదొయటానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ కొరత లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎదురుగట్ల సర్పంచ్ సోయి నేని కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామియాదవ్,కనికరపు రాకేశ్ తదితరులు ఉన్నారు.

దేశానికే ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయ రంగం

పెద్దపల్లి, మే 3:: తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత వ్యవసాయ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తూ దేశానికే వ్యవసాయ రంగాన్ని ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం మాల్కాపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్నం పెట్టే రైతు ఏడిస్తే రాష్ట్రం బాగుండదని భావించి సీఎం కేసీఆర్ రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆపర భగీరథ ప్రయత్నంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సాగనీటికి శాశ్వత పరిష్కరం చూపారన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా కరోనా ఆపత్కాలంలో రైతులు పండించిన పంటను కోనుగోలు చేసిన రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అన్నారు. రైతులుకు కోనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చర్యలు తీసుకోంటామని హెచ్చరించారు.

కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగీ అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణి, ఎన్వీ రమణారెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ మామిడాల ప్రభాకర్అధికారులు పాల్గొన్నారు.

మరణించిన కుటుంబాలను పరామర్శించిన- టీ పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, మే 3: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణం బద్ది పోచమ్మ వీదికి చెందిన ధ్యాగ0 హరీష్ కుమార్. మరియు రాజన్న ఆలయ రిటైర్డ్ (దపేదర్) గొట్టం రాజయ్య, మరియు రాజన్న ఆలయ రిటైర్డ్ ఉద్యోగి చేన్నవేణి మొండయ్య, క్రీస్తు శేషులు కుమ్మరి పెద్ద నాగయ్య సతీమణి మల్లవ్వ కుటుంబాలను పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు వారి వెంట నాయకులు ఎడ్ల శ్రీనివాస్, గంగిశెట్టి మహేష్, కనికరపు రాకేష్, రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కొలకని రాజు, తదితరులు ఉన్నారు

ఈనెల 10 వరకు దస్తావేజు సేవలు బంద్

రాజన్న సిరిసిల్ల, మే 3: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలో కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో సోమవారం నుండి ఈ నెల10 వరకు దస్తవేజులు సేవలు స్వచ్ఛందంగా నిలిపివేస్తున్నట్టు దస్తావేజు లేఖరుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల రాజు ప్రకటనలో తెలిపారు . ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు .ప్రజల ఆరోగ్య దృష్టి ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు

చైనాపై వైఖరి మార్చుకున్న న్యూజిలాండ్

వెల్లింగ్టన్, మే 3:: చైనాపై తక్కువగా ప్రత్యక్ష విమర్శలు చేసే న్యూజిలాండ్.. ఇప్పుడు తన వైఖరిని మార్చుకున్నది. ఇప్పటివరకు చైనాను ప్రత్యక్షంగా ఏనాడూ న్యూజిలాండ్ విమర్శించలేదు.

జిన్జియాంగ్‌లో మానవ హక్కులపై న్యూజిలాండ్ ప్రధాని జెసిండా అర్డెర్న్ నేరుగా చైనాను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేశారు. అయితే, న్యూజిలాండ్ తాజా ప్రకటన చైనా పట్ల వారి మారుతున్న దృక్పథాన్ని సూచిస్తుందని చెప్పవచ్చు.

తన ప్రధాన వాణిజ్య భాగస్వామిగా ఉన్న చైనాలో మానవ హక్కుల సమస్యపై ఇప్పుడు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో న్యూజి లాండ్ కలిసి వస్తున్నట్లు కనిపిస్తున్నది. ఆక్లాండ్‌లో జరిగిన చైనా బిజినెస్ మీట్‌లో న్యూజిలాండ్ ప్రధాని జెసిండా.. చైనాలో మానవ హక్కుల ఉల్లంఘనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనాలోని జిన్జియాంగ్ ప్రావిన్స్‌లోని ఉయ్గార్లపై అనుసరిస్తున్న తీరుతోపాటు హాంగ్‌కాంగ్ లో ప్రజల నిరసనలపై కూడా జెసిండా ఆందోళన వ్యక్తం చేశారు.జిన్జియాంగ్ ప్రావిన్స్‌లో ఉయ్గార్ ముస్లింలను హింసలకు గురిచేసిన విషయం ప్రపంచమంతా తెలిసిన తర్వాత చైనా ఇప్పుడు అబద్ధాలు వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నది. ఉయ్గార్స్‌పై ది మౌంటెన్స్ ? లైఫ్ ఆఫ్ జిన్జియాంగ్ అనే డాక్యుమెంటరీ తయారు చేయడం ద్వారా జిన్జియాంగ్‌లో అంతా బాగానే ఉందని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. చైనా నుంచి వచ్చిన ఈ వీడియోలో ఉయ్గార్ కార్యకర్తలు ఇవి తప్పుడు వీడియోలు అని తేల్చిచెప్పారు.

మీడియాకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మే 3:: భారతీయ పాత్రికేయులకు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రపంచ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమాచార యుగంలో వాస్తవమైన, సంచలనాలకు తావులేని వార్తలను ప్రజలకు అందించడంలో పాత్రికేయులు ధైర్యాన్ని నింపిన పాత్రికేయుల పాత్ర పోషించాల్సిన పాత్ర చాలా కీలకమైనదని అభినందనీయమని తెలిపారు. పత్రిక అన్నారు. తప్పుడు సమాచారం నుంచి–స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటూ, సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజల సమస్యలను మరీ ముఖ్యంగా వారిదేనని పేర్కొన్నారు. కరోనా గ్రామీణాభివృద్ధి విషయంలో మీడియ నేపథ్యంలోనూ ప్రజలకు సరైన నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని సమాచారాన్ని అందజేసి, వారిలో ఉపరాష్ట్రపతి సూచించారు.

26 కోట్ల డోసులకు ఆర్డర్లు.. 15 కోట్లు ఇచ్చేశాం: అదర్ పూనావాలా

న్యూఢిల్లీ మే 3:: దేశంలో వ్యాక్సిన్‌కు కొరత ఉందన్న వార్తల నేపథ్యంలో కొవిషీల్డ్‌ను ఉత్పత్తి చేస్తున్న సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదర్ పూనావాలా స్పందించారు.

కేంద్ర ఆరోగ్య శాఖ ఈ వార్తలను ఖండించిన కొద్దిసేపటికే ఆయన ట్విటర్‌లో వివరణ ఇవ్వడం గమనార్హం. సీరమ్ సంస్థ తరపున వ్యాక్సిన్ల ఉత్పత్తిపై ఓ లేఖను ఆయన ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఆ లేఖలో ఏముందో చూద్దాం.

నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుంటారన్న ఉద్దేశంతో ఈ వివరణ ఇస్తున్నాను. మొదటగా వ్యాక్సిన్ల తయారీ అనేది ప్రత్యేకమైన ప్రక్రియ. రాత్రికి రాత్రి వ్యాక్సిన్ల ఉత్పత్తిని పెంచడం సాధ్యం కాదు. ఇక ఇండియా చాలా పెద్ద దేశం. జనాభా చాలా ఎక్కువ. అంతమందికి వ్యాక్సిన్లు తయారు చేయడం అంత సులువు కాదు. ధనిక దేశాలు కూడా వ్యాక్సిన్ల కొరతను ఎదుర్కొంటున్నాయి.

గతేడాది ఏప్రిల్ నుంచి ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాం. అన్ని రకాల సాయం మాకు అందుతోంది. ఇప్పటి వరకూ మొత్తం 26 కోట్ల డోసుల ఆర్డర్లు అందాయి. అందులో 15 కోట్లు సరఫరా చేశాం. మరో 11 కోట్ల డోసులకు కూడా పూర్తి మొత్తం రూ.1732.5 కోట్లు ఇప్పటికే మాకు అందాయి. వీటిని రానున్న నెలల్లో సరఫరా చేస్తాం. రాష్ట్రాలు, ఇతర ప్రైవేట్ వ్యక్తులకు మరో 11 కోట్ల డోసులను కూడా రానున్న నెలల్లో పంపిణీ చేస్తాం.

అందరికీ సాధ్యమైనంత త్వరగా వ్యాక్సిన్ పొందాలని ఉంటుంది. మేము కూడా అదే లక్ష్యంతో పని చేస్తున్నాం. దానిని అందుకోవడానికి మేము పూర్తి నిబద్ధతతో పని చేస్తాం అని అదర్ పూనావాలా స్పష్టం చేశారు. జులై వరకూ వ్యాక్సిన్ల కొరత తప్పదని, దీనికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అని అదర్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్రం కన్నెర్ర చేయడంతో ఆయన ఈ వివరణ ఇచ్చుకున్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

వరంగల్ రూరల్, మే 3:: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ అన్నారు. వర్ధన్నపేట మండలం రావోజీ కుమ్మరిగూడెం తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు ఆత్మగౌరవంతో బతకాలి.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు.

రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు రుణ మాఫీ, రైతుబంధు, రైతు బీమా, రైతు వేదికల నిర్మాణం, వంటి అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక్క సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.

రైతులు ఇబ్బందులు పడకూడదనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసి మార్గం భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ కన్నా, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, స్థానిక సర్పంచ్ భూక్యా నరోజన మంగ్య తదితరులు పాల్గొన్నారు.

సర్కారు వైద్య సేవ కు కృతజ్ఞతలు

–వైద్యులను సన్మానించిన పేషెంట్ బంధువులు

రాజన్న సిరిసిల్ల, మే 3: (నేటినిజం ప్రతినిధి):కోవిడ్ తో బాధపడుతున్న తనకు సమయపాలనతో మెరుగైన వైద్యం అందించి.. కరోనా మహమ్మారి నుంచి తనను కాపాడినందుకు గాను ఓ వ్యక్తి తన బంధువులతో కలిసి ప్రభుత్వ వైద్యులను సన్మానించాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో వారం క్రితం వేములవాడ కు చెందిన రాచమల్ల ప్రసాద్ కరోనా తో బాధపడుతూ చేరాడు. ఆసుపత్రిలో ఆక్సిజన్, ఇతర సౌకర్యాలను సకాలంలో కల్పించి.. నిరంతరం పర్యవేక్షిస్తూ ఆసుపత్రి వైద్యులు మెరుగైన వైద్యం అందించారు. దీంతో తీవ్ర అనారోగ్యంతో ఉన్న ప్రసాద్ స్వల్ప కాలంలోనే ఆరోగ్యవంతుడిగా కరోనా నుంచి బయట పడ్డాడు. తనతోపాటు చేరిన కరోనా బాధితులను కూడా ఎప్పటికప్పుడు డు వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్యం అందించారని తెలిపారు. సోమవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతున్న సందర్భంగా ప్రసాద్ తన బంధువులు సాగరం శ్రీధర్ తదితరులు కలిసి జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మురళీధర్, వైద్యులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ సల్మాన్ లను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ కోవిడ్ తో బాధపడుతున్న వారు ఎవరు కూడా భయాన్ని ముందు వీడాలని, వైద్యుల సలహా మేరకు కు మందులు వాడుతూ హోం ఐసోలేషన్ లోనే కరోనా నుంచి బయటపడవచ్చని అన్నారు. సరైన పోషకాహారం తీసుకుంటూ వైద్యుల సూచనలు పాటించాలన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.